# రోగి కోరికకు గౌరవం.. మెడికల్ బోర్డుల మార్గదర్శకం

## పబ్లిక్ సర్వీసెస్‌లో రిక్రూట్‌మెంట్ రూల్స్

- పబ్లిక్ సర్వీస్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ప్రారంభంలో ఒకసారి నిర్ణయించిన అర్హత ప్రమాణాలు, నియామక నియమాలను మధ్యలో మార్చలేమని ప్రధాన న్యాయమూర్తి డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది.
- రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో అర్హత ప్రమాణాల్లో ఏదైనా మార్పు ఇప్పటికే ఉన్న నియమాలు లేదా ప్రారంభ ప్రకటన ద్వారా స్పష్టంగా అనుమతించబడితే అది ఇప్పటికే ఉన్న నియమాలకు అనుగుణంగా ఉన్నప్పుడు మాత్రమే జరుగుతుంది.
- రిక్రూట్‌మెంట్ చట్టాలు, విధానాలు ప్రాథమిక హక్కుల సూత్రాలకు ప్రత్యేకించి సమానత్వం (ఆర్టికల్-14), ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు (ఆర్టికల్ 16)కు కట్టుబడి ఉండాలని తీర్పు నొక్కి చెప్పింది.
- ఎంపిక చేసిన జాబితాలో నియామకం ఖాళీలు ఉన్నప్పటికీ నియామకానికి హామీ ఇవ్వదు. అయితే ఎంపిక చేసిన అభ్యర్థి నియామకం తిరస్కరించినట్లయితే ప్రభుత్వం తప్పనిసరిగా కారణాన్ని తెలపాలి.

## రాష్ట్రీయ సర్వేక్షణ్-2024

- విద్యార్థుల అభ్యాస పురోగతిని అంచనా వేయడానికి ఇంతకు ముందు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరాఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ 2024గా డిసెంబర్ 4 నుంచి నిర్వహించబడుతుంది.
- జాతీయ విద్యా పరిశోధనా, శిక్షణ మండలి, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ దేశంలో పాఠశాల విద్యార్థుల అభ్యాస విజయాలను అంచనా వేయడానికి ఈ మూల్యాంకనను నిర్వహిస్తాయి.
- 2001 నుంచి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మూల్యాంకనం నిర్వహిస్తారు.
- 2021 సర్వే 3, 5, 8, 10 తరగతుల విద్యార్థులను అంచనా వేసింది.
- 2021 సర్వేలో 720 జిల్లాల్లోని 1.18 లక్షల పాఠశాలల్లో 34,01,158 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**పరాఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ ముఖ్య లక్ష్యాలు**

- భాష, గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రాల్లో విద్యార్థుల అవగాహనను అంచనా వేయడానికి 3, 6, 9 తరగతుల విద్యార్థులను అంచనా వేయడం.
- జాతీయ, రాష్ట్ర జిల్లా స్థాయిల్లో రిపోర్టు కార్డులను అందించడం. విద్యా వ్యూహాన్ని నిర్వహించడానికి జాతీయ విద్యావిధానం 2020కి అనుగుణంగా ఈ సర్వే కొత్త విద్యా నిర్మాణాన్ని ప్రతిబింబిస్తుంది.




## గౌరవంగా చనిపోయే హక్కు

- అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు లైఫ్ సపోర్ట్ ఉపసంహరణ కోసం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది.
- ఈ మార్గదర్శకాలు భారతీయులందరికి గౌరవంగా మరణించే హక్కుపై 2018, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.
- ఈ ముసాయిదా మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు తీర్పు దేశంలో జీవనాధార చికిత్సను నిలిపివేయడం లేదా ఉపసంహరించుకోవడం కోసం స్పష్టమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తాయి.

**జీవనాధార చికిత్సను నిలిపివేయడం, భారత్‌లో అనుసరించే విధానం**

- జీవనాధార చికిత్సను నిలిపివేయడం అంటే వెంటిలేటర్లు, ఫీడింగ్ ట్యూబ్‌లు మొదలైన జీవిత- స్థిరమైన వైద్య సేవలను నిలిపివేయడం
- జీవనాధార చికిత్సను నిలిపివేయడం రెండు మార్గాల ద్వారా జరుగుతుంది.

1. నిర్ణయం తీసుకునే సామర్థ్యం ఉన్న రోగి ద్వారా తిరస్కరణకు తెలియజేయడం
2. అడ్వాన్స్ మెడికల్ డైరెక్టివ్ ద్వారా లేదా లివింగ్ విల్, ఆ వ్యక్తి భవిష్యత్తులో తన సొంత వైద్యపరమైన నిర్ణయాలు తీసుకోలేకపోతే ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలిపే పత్రం.

**మార్గదర్శకాల్లో ముఖ్యాంశాలు**

- వైద్యులకు చట్టబద్ధంగా రక్షణ కల్పిస్తూనే రోగి కోరికను గౌరవించేలా ఆస్పత్రిలో రెండు స్థాయిల మెడికల్ బోర్డులను ఏర్పాటు చేయాలని మార్గదర్శకాలు సిఫారసు చేస్తున్నాయి

**ప్రైమరీ మెడికల్ బోర్డ్**

- ఇందులో చికిత్స చేసే వైద్యుడు, ఇద్దరు అనుభవజ్ఞులైన నిపుణులు ఉంటారు. తదుపరి వైద్య సేవలు బాధను కలిగిస్తాయో లేదో పరిగణనలోకి తీసుకొని జీవనాధార చికిత్సను నిలిపివేయాలా? వద్దా? అని వారు నిర్ణయించుకుంటారు.

**సెకండరీ మెడికల్ బోర్డ్**

- ఇది జిల్లా చీఫ్ మెడికల్ ఆఫీసర్‌చే నియమించిన వివిధ వైద్యులతో కూడిన సమీక్ష బృందం. ప్రాథమిక బోర్డు తీసుకున్న నిర్ణయం సరైనదని నిర్ధారించుకోవడానికి వారు రెండు సార్లు తనిఖీ చేస్తారు.
- వైద్యులు, కుటుంబసభ్యులు, నియమించిన నిర్ణయాధికారులు రోగి హక్కులు, కీలకమైన నిర్ణయాల్లో పాల్గొనడం ద్వారా నిర్ణయం తీసుకోవడంపై ఈ మార్గదర్శకాలు దృష్టి సారిస్తాయి.
- క్లిష్టమైన నిర్ణయాలకు పూర్తి బాధ్యత వహించడం నుంచి నిపుణులకు చట్టబద్ధంగా రక్షణ కల్పించడం
- ఈ ప్రక్రియకు చట్టపరమైన నియంత్రణను అందించడం ద్వారా ప్రాణాధార చికిత్సను నిలిపివేయడం అనే నిర్ణయాన్ని ఆస్పత్రి తప్పనిసరిగా స్థానిక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌కు తెలియజేయాలి.
- ప్రాణాంతక వ్యాధి లేదా విపరీతమైన బాధల పరిస్థితుల్లో ఎలా, ఎప్పుడు చనిపోవాలనే హక్కులపై గౌరవంగా చనిపోయే హక్కు దృష్టి పెడుతుంది.
- నెదర్లాండ్స్, బెల్జియంతో సహా అనేక దేశాలు అనాయాస, వైద్యుల సహాయంతో మరణించడాన్ని చట్టబద్ధం చేశాయి. ఇది జీవితం, మరణ నిర్ణయాలపై వ్యక్తిగత స్వయం ప్రతిపత్తి పెరుగుతున్న గౌరవాన్ని సూచిస్తుంది.

**చనిపోయే హక్కు పరిణామ చరిత్ర**

- వైద్య చికిత్సను తిరస్కరించే హక్కు ఎల్లప్పుడూ సాధారణ చట్టంలో ఉంది. అది మరణానికి దారి తీసినప్పటికీ కామన్ కాజ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు 2018లో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ) కింద వైద్య చికిత్సను తిరస్కరించే హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించబడింది.

## పుట్టిన తేదీకి రుజువు

- రోడ్డు ప్రమాదంలో బాధితురాలికి పరిహారం మంజూరు చేసేందుకు ఆధార్ కార్డును ఆమోదించిన పంజాబ్, హర్యానా హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.
- న్యాయమూర్తులు సంజయ్ కరోల్, ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం జువైనల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం 2015లోని సెక్షన్ 94 ప్రకారం స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్‌లో పేర్కొన్న పుట్టిన తేదీ ఆధారంగా మరణించినవారి వయస్సు నిర్ణయించాలని పేర్కొంది.
- ఆధార్ అనేది ప్రాథమికంగా వయస్సు లేదా పుట్టిన తేదీని ధ్రువీకరించే పత్రంగా కాకుండా గుర్తింపు ధ్రువీకరణ కోసం ఉద్దేశించబడింది అనే చట్టపరమైన వైఖరిని ఈ తీర్పు బలపరుస్తుంది.
- ఈ తీర్పుననుసరించి పుట్టిన తేదీ ధ్రువీకరించడానికి ప్రత్యామ్నాయ పత్రాలు ఉపయోగించవచ్చు

1. **స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్:** ఇది వ్యక్తి వయస్సును ధ్రువీకరించడానికి అత్యంత విశ్వసనీయ పత్రంగా పరిగణిస్తారు. ఎందుకంటే ఇది పాఠశాలల్లో చదువుకున్న సమయం నుంచి రికార్డుల ఆధారంగా జారీ చేయబడుతుంది.
2. **జనన ధ్రువీకరణ పత్రం:** ఇది వ్యక్తి పుట్టిన తేదీని నిర్ణయించడానికి ప్రాథమిక పత్రంగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇది పుట్టిన సమయంలో ప్రభుత్వ అధికారం ద్వారా జారీ చేయబడుతుంది.
3. **పాస్‌పోర్ట్:** కచ్చితమైన ధ్రువీకరణకు అధికారిక ప్రభుత్వ పత్రంగా పాస్‌పోర్ట్ వయస్సు రుజువుగా ఉపయోగపడుతుంది.

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**కరెంట్ అఫైర్స్**
**(నవంబర్-డిసెంబర్ 2024)**

- సొసైటీ ఫర్ ఎన్‌లైట్‌మెంట్ అండ్ వాలంటరీ యాక్షన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా ఇటీవల తీర్పులో బాల్య వివాహాల కేసుల్లో నేరపూరిత చర్యలను శిక్షించడం నుంచి బాధితురాలికి కలిగించే హానిని పరిష్కరించడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

**సుప్రీంకోర్టు కీలక పరిశీలనలు**

- బాల్య వివాహాల నిరోధం, మైనర్ రక్షణపై దృష్టి సారించి చివరి ప్రయత్నంగా నేరస్థులకు జరిమానా విధించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.
- పేదరికం, నిరక్షరాస్యత, లింగ అసమానతలు, పాతుకుపోయిన సాంస్కృతిక ప్రమాణాల వంటివి బాల్య వివాహాలకు మూల కారణాలుగా పేర్కొంది.

**మార్గదర్శకాల ముఖ్య నిబంధనలు**

- రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తప్పనిసరిగా బాల్యవివాహాల నిరోధక అధికారులను నియమించాలి. ప్రత్యేక పోలీసు విభాగం, రాష్ట్ర ప్రత్యేక బాల్య వివాహాల నిషేధ విభాగం ఏర్పాటు చేయాలి.
- సుమోటో చర్య తీసుకోవడానికి, ప్రివెంటివ్ ఇంజెక్షన్లను జారీ చేయడానికి మెజిస్ట్రేట్లకు అధికారం ఇవ్వాలి.

## బాల్య వివాహాలపై తీర్పు

- బాల్య వివాహాల కేసుల విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలి.

**బాల్య వివాహాల నిషేధ చట్టం-2006**

- దేశంలో బాల్య వివాహాలను నిరోధించడానికి శారదా చట్టం అని కూడా పిలిచే 1929 బాల్య వివాహాల నిరోధక చట్టం స్థానంలో బాల్య వివాహాల నిషేధ చట్టం అమలు చేశారు.
- ఈ చట్టం ప్రకారం 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న మగ పిల్లలను 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న ఆడ పిల్లలను బాలురుగా పరిగణిస్తారు.
- బాల్య వివాహాల నిషేధ (సవరణ) బిల్లు 2021 ఆడవారి కనీస వివాహ వయస్సును 21 సంవత్సరాలకు పెంచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. (జయ జైట్లీ కమిటీ సిఫారసు)
- 2020-24 సంవత్సరాల మధ్య 23 శాతం మహిళలు, 17.7 శాతం అబ్బాయిలు 18 సంవత్సరాల కంటే ముందే వివాహం చేసుకున్నారు.
- బాల్యంలో వివాహం చేసుకున్న బాలికల్లో సగానికి పైగా ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లో నివసిస్తున్నారు.

## డాక్టర్ కె.రాధాకృష్ణన్ కమిటీ

- నీట్ పేపర్ లీక్ తరువాత జాతీయ ప్రవేశ పరీక్షల నిర్వహణను సవరించడానికి ఇస్రో మాజీ చీఫ్ డా.కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల కమిటీ విద్యామంత్రిత్వ శాఖకు కీలక సిఫారసులను సమర్పించింది.
- పరీక్షలను పారదర్శకంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలను సిఫారసు చేయడానికి ఈ కమిటీని 2024, జూన్‌లో ఏర్పాటు చేశారు.

**ప్రధాన సిఫారసులు**

- 'డిజీ ఎగ్జామ్' ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టడం: విజయవతంమైన 'డిజీ యాత్ర' చొరవ నుంచి స్ఫూర్తి పొందుతూ 'డిజీ ఎగ్జామ్' ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేయాలని సిఫారసు చేసింది.
- ఈ విధానాన్ని అవలంబించడం ద్వారా పరీక్ష నిర్వాహకులు రిజిస్ట్రేషన్, రిమోట్ టెస్టింగ్ కోసం మరింత క్రమబద్ధీకరించిన, కాగితరహిత ప్రక్రియ వైపు మారాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**మెరుగైన భద్రతా చర్యలు**

- భవిష్యత్ పరీక్ష ఉల్లంఘనలు నివారించడానికి, రిజిస్ట్రేషన్, పరీక్ష కేంద్రాలు, కౌన్సెలింగ్, అడ్మిషన్‌తో సహ వివిధ దశల్లో బహుళ స్థాయి బయోమెట్రిక్ ధ్రువీకరణ ప్రక్రియలను అమలు చేయాలని కమిటీ సూచించింది.

**పరీక్ష నిర్వహణకు హైబ్రిడ్ విధానం**

- రవాణా సవాళ్లను అంగీకరిస్తూ పరీక్ష నిర్వహణకు హైబ్రిడ్ విధానాన్ని సిఫారసు చేసింది.

**పటిష్టమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ**

- పరీక్ష నిర్వాహకులతో తక్షణ, సమర్థవంతంగా కమ్యూనికేట్ చేయడానికి, ఫిర్యాదులను పరిష్కరించడానికి పటిష్టమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అవసరాన్ని ఈ కమిటీ నొక్కి చెప్పింది.

**- అమిగోస్ సౌజన్యంతో ...**

### విద్య, ఉద్యోగ సమాచారం

**పవర్‌గ్రిడ్‌లో...**

**పవర్‌గ్రిడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 28
- **పోస్టులు:** ఫీల్డ్ సూపర్‌వైజర్ (సేఫ్టీ)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 25
- **వెబ్‌సైట్:** www.powergird.in

**పవన్‌హాన్స్‌లో...**

**ప్రభుత్వ సంస్థ పవన్‌హాన్స్ లిమిటెడ్‌లో రెగ్యులర్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 86
- **పోస్టులు:** ఏజీఎం, జేజీఎం, అసిస్టెంట్ మేనేజర్, ఎలక్ట్రీషియన్, డెవలపర్, క్వాలిటీ మేనేజర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 6
- **వెబ్‌సైట్:** www.pawanhans.co.in

**బెల్‌లో..**

**భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** సీనియర్ అసిస్టెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** http://www.bel-india.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్-డి : ఉద్యమచరిత్ర, ఇంటర్ సివిక్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 1935 చట్టంలో అవశిష్ట అధికారాలు ఎవరికి కల్పించారు?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**జనరల్ నాలెడ్జ్**

**మార్చి 1 తరువాయి**

82. ఈశాన్య రుతుపవనాల వల్ల తమిళనాడులో వర్షం సంభవించడానికి సహకరించే కొండలు?
1) బల్‌గిరి అంగన్ 2) జవధి
3) షెవరాయ్ 4) జింజి
83. భారత్‌లో అధికంగా తుఫాన్లు సంభవించే ప్రాంతం?
1) హిమాలయ పర్వత ప్రాంతం
2) బంగాళాఖాత తీర ప్రాంతం
3) అరేబియా సముద్ర తీర ప్రాంతం
4) కన్యాకుమారి అగ్ర ప్రాంతం
84. నైరుతి రుతుపవనాల వల్ల వర్షాలు సంభవించిన ప్రాంతాల్లో లేనిది?
1) రాజస్థాన్ 2) తమిళనాడు
3) లడఖ్ 4) మహారాష్ట్ర
85. బందీపూర్ జాతీయ పార్క్ ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) సిక్కిం
3) అసోం 4) కర్ణాటక
86. లక్కను అధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం?
1) మధ్యప్రదేశ్ 2) ఛత్తీస్‌గఢ్
3) జార్ఖండ్ 4) కర్ణాటక
87. తెలుగు గంగ ప్రాజెక్ట్ ద్వారా ఏ నగరం నీటి సమస్య తీరుతుంది?
1) హైదరాబాద్ 2) బెంగళూరు
3) చెన్నై 4) కొచ్చిన్
88. హిమాలయ నదుల లక్షణం కానిది?
1) వీటి ప్రవాహ మార్గాలు సూటిగా ఉంటాయి
2) ఇవి తమ లోయలను తరుచుగా మారుస్తుంటాయి
3) ఇవి యవ్వన దశలో ఉంటాయి
4) జలరాశి పరిమాణం తక్కువ
89. భారత్ ప్రస్తుత అణువిద్యుత్ సామర్థ్యం?
1) 5400 మెగావాట్లు
2) 4780 మెగావాట్లు
3) 7830 మెగావాట్లు
4) 6700 మెగావాట్లు
90. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
1) కాక్రపార - గుజరాత్
2) కైగా - కర్ణాటక
3) నరోరా - పంజాబ్
4) కూడంకుళం-తమిళనాడు
91. ప్రపంచంలో అత్యధికంగా వేరుశనగ పండించే దేశం?



1) ఇండియా 2) సూడాన్
3) బ్రెజిల్ 4) చైనా
92. 10 మిలియన్లు అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలను ఏమని పిలుస్తారు?
1) మెట్రో నగరాలు
2) మెగా నగరాలు
3) గ్రేటర్ మెట్రో నగరాలు
4) కాస్మోపాలిటన్ నగరాలు
93. కింది ఏ కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఒంగే తెగ ప్రజలు జీవిస్తున్నారు?
1) అండమాన్, నికోబార్ ద్వీపాలు
2) దాద్రా, నగర్ హవేలీ
3) డామన్, డయ్యూ
4) లక్షద్వీపాలు
94. పొడవుపరంగా అధిక జాతీయ రహదారులు కలిగి ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) గుజరాత్
95. రూర్కెలా ఉక్కు కర్మాగారం ఏ నది ఒడ్డున నిర్మించారు?
1) భద్రానది 2) బ్రహ్మపుత్రా నది
3) దామోదర్ నది 4) భీమా నది
96. హెచ్‌బీజే పైప్‌లైన్ ఏ రాష్ట్రాల నుంచి వెళ్తుంది?
1) మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్
2) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, గుజరాత్
3) మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్
4) ఉత్తరప్రదేశ్, అసోం, గుజరాత్
97. భారత్‌లో వజ్రాలకు ప్రసిద్ధి చెందిన 'పన్నా' ఏ నదీలోయలో ఉంది?
1) కెన్ 2) బెట్వా
3) చంబల్ 4) సోన్
98. 1919లో ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీని ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) కర్ణాటకలోని భద్రావతి దగ్గర
2) బెంగాల్‌లోని బర్నపూర్ దగ్గర
3) తమిళనాడులోని సేలం దగ్గర
4) ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ తీరం దగ్గర
99. మాస్‌రాపిడ్ ట్రాన్సిట్ సంస్థ ఎక్కడ పని చేస్తుంది?
1) ముంబయి 2) కోల్‌కతా
3) ఢిల్లీ 4) చెన్నై
100. భారతదేశ తూర్పు తీరాల్లో సహజసిద్ధమైన ఓడరేవు ఏది?
1) కోల్‌కతా 2) విశాఖపట్నం
3) కాకినాడ 4) మద్రాసు
101. కింది వాటిని జతపరచండి.
ఎ. గాంధీయన్ ప్లాన్ 1. జయప్రకాశ్ నారాయణ్
బి. సర్వోదయ ప్లాన్ 2. శ్రీమన్నారాయణ
సి. పీపుల్స్ ప్లాన్ 3. ఎంఎస్ రామ్
డి. బాంబే ప్లాన్ 4. జే ఆర్ డీ టాటా, జేడీ బిర్లా
1) ఎ-2, బి-1, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-1, బి-2, సి-3, డి-4
102. బెంగాలీ భాషలో బైబిల్‌ను అనువదించినది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం క్యారీ
3) ఛార్లెస్ వైకిన్స్
4) అలెగ్జాండర్ కన్నింగ్ హామ్
103. స్వతంత్ర భారతదేశ తొలి మంత్రి మండలికి సంబంధించి కింది వాటిని జతపరచండి.
ఎ. రాజ్‌కుమార్ అమృత్‌కౌర్ 1. ఆర్థిక శాఖ
బి. బీఆర్ అంబేద్కర్ 2. న్యాయశాఖ
సి. అబుల్ కలాం ఆజాద్ 3. వైద్యశాఖ
డి. షణ్ముకం శెట్టి 4. విద్యాశాఖ
1) ఎ-2, బి-3, సి-1, డి-4
2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-3, బి-2, సి-4, డి-1
104. కింది వాటిలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు సంబంధం లేనిది?
1) కైలాసనాథ్ వాంఛూ కమిటీ
2) జేవీపీ కమిటీ
3) ధార్ కమిషన్
4) ఫజల్ అలీ కమిషన్
105. చైనా ప్రధాని చౌ-ఎన్-లై, భారత ప్రధాని నెహ్రూ ఏ సంవత్సరంలో పంచశీల ఒప్పందంపై సంతకాలు చేశారు?
1) 1953 2) 1954
3) 1961 4) 1962
106. కింది వాటిని జతపరచండి.
ఎ. స్వరాజ్ తీర్మానం 1. కరాచీ
బి. స్వదేశీ తీర్మానం 2. లాహోర్
సి. సంపూర్ణ స్వరాజ్ తీర్మానం 3. బెనారస్
డి. ప్రాథమిక హక్కుల తీర్మానం 4. కలకత్తా
1) ఎ-3, బి-4, సి-2, డి-1
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-3, బి-4, సి-1, డి-2
107. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
ఎ. రిప్పన్ 1884లో ఇల్బర్ట్ బిల్ వివాదంలో రాజీనామా చేశారు
బి. కర్జన్ 1905లో కిచనర్ వివాదంలో రాజీనామా చేశారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏవీకావు
108. సరికాని జతను గుర్తించండి.
1) దీపావళి డిక్లరేషన్ - లార్డ్ ఇర్విన్
2) ఆగస్టు డిక్లరేషన్ - మొంటెగో
3) ఆగస్టు ఆఫర్ - లిన్‌లిత్‌గో
4) విక్టోరియా డిక్లరేషన్ - డల్హౌసీ
109. 1935 చట్టంలో అవశిష్ట అధికారాలు ఎవరికి కల్పించారు?
1) రాష్ట్రాలు 2) కేంద్రం
3) గవర్నర్ జనరల్
4) రాష్ట్రాల గవర్నర్లు
110. భారతమాత చిత్రాన్ని తొలిసారి రూపొందించిన వారు?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) ద్వారకానాథ్ ఠాగూర్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) వల్లభాయ్ పటేల్
111. కింది వాటిలో ఏది 1947 భారత స్వాతంత్ర్య చట్టంలోని అంశం?
1) భారత్‌ను రిపబ్లిక్‌గా ప్రకటించడం
2) రాజ్య సంస్థానాలను భారత రాజ్యంలో విలీనం చేయడం
3) బ్రిటిష్ రాణికి 'భారత చక్రవర్తి' అనే బిరుదు కొనసాగించడం
4) భారతదేశ విభజన
112. అమృత్ బజార్ పత్రికా స్థాపకున్ని పేర్కొనండి.
1) శిశిర్ కుమార్ ఘోష్
2) రాజారామ్మోహన్ రాయ్
3) హరీష్ చంద్ర ముఖర్జీ
4) సురేంద్రనాథ్ బెనర్జీ
113. మొదటి జూట్ కర్మాగారం 1855లో ఏర్పాటు చేసిన ప్రదేశం?
1) రిష్రా (పశ్చిమబెంగాల్)
2) ఢాకా (తూర్పుబెంగాల్)
3) కలకత్తా (పశ్చిమబెంగాల్)
4) పాట్నా (బీహార్)
114. ఆంగ్లో - మరాఠా యుద్ధాల అనంతరం ఆంగ్లేయులు సృష్టించిన నూతన మరాఠా రాజ్యం ఏది?
1) సతార 2) మాండసోర్
3) కాన్పూర్ 4) బీరూర్
115. ఝాన్సీ సంస్థానాన్ని బ్రిటిష్ సామ్రాజ్యంలో విలీనం చేసిన సంవత్సరం ఏది?
1) 1853 2) 1854
3) 1855 4) 1856
116. జతపరచండి.
ఎ. మహాత్మా 1. సరోజినీ నాయుడు
బి. జాతిపిత 2. సుభాష్ చంద్రబోస్
సి. హిందూ-ముస్లింల ఐక్యదూత 3. రవీంద్రనాథ్ ఠాగూర్
డి. అర్ధనగ్న సన్యాసి 4. చర్చిల్
1) ఎ-3, బి-2, సి-1, డి-4
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-4, బి-1, సి-3, డి-2
4) ఎ-4, బి-1, సి-2, డి-3
117. దివ్యజ్ఞాన సమాజం గురించి సరైనది గుర్తించండి.
ఎ. స్థాపించిన సంవత్సరం - 1875
బి. స్థాపించిన ప్రదేశం - న్యూయార్క్
సి. స్థాపకులు - కల్నల్ జల్కాట్, మేడం బ్లావెట్‌స్కీ
డి. తొలి అధ్యక్షులు - బ్లావెట్‌స్కీ
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి
3) బి, సి, డి 4) ఎ, బి, సి
118. ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ గురించి సరికానిది గుర్తించండి.
1) స్థాపించిన దళం : ఖుదా-ఏ-కిద్‌మత్‌గార్
2) ఈ దళానికి మరోపేరు : ఎర్రచొక్కాల దళం
3) ఈ దళంలో సభ్యుల సంఖ్య : 8,00,000
4) ఇతను నిర్వహించిన పత్రిక : శక్తూన్
119. స్వామి దయానంద సరస్వతి రచించిన గ్రంథాలు ఏవి?
1) సత్యార్థప్రకాశిక
2) వేదభాష్య
3) వేదభాష్య భూమిక
4) పైవన్నీ
120. ఆగస్టు ఆఫర్‌ను ప్రకటించిన వైస్రాయ్ ఎవరు?
1) లిన్‌లిత్ గో 2) మౌంట్ బాటన్
3) వేవెల్ 4) విల్లింగ్‌టన్
121. కింది వాటిని జతపరచండి.
ఎ. పోర్చుగల్ 1. ఎస్టోడా ఇండియా
బి. డచ్ 2. కంపెనీ ఆఫ్ నెదర్లాండ్స్
సి. ఆంగ్లేయులు 3. జాన్ కంపెనీ
డి. ఫ్రెంచ్ 4. లా కంపెనీ డి ఇండి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-1, బి-3, సి-2, డి-4
122. బ్లాక్ హోల్ ట్రాజెడీని వెలుగులోకి తెచ్చిన వారు?
1) క్లైవ్ 2) డ్రేక్
3) జగత్‌సేర్ 4) హాల్‌వెల్
123. దేవుడు అంటరానితనాన్ని సహిస్తే నేను అయన్ను దేవునిగా అంగీకరించను అని వ్యాఖ్యానించింది?
1) జ్యోతిరావు పూలే
2) బీఆర్ అంబేద్కర్ 3) తిలక్
4) ఇ.వి.రామస్వామి నాయకర్
124. ది న్యూ ల్యాంప్స్ ఫర్ ది ఓల్డ్ రచయిత?
1) లాలా లజపతిరాయ్
2) బాల గంగాధర్ తిలక్
3) బిపిన్ చంద్రపాల్
4) అరవింద్ ఘోష్

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 82.3 | 83.2 | 84.4 | 85.4 | 86.3 |
| 87.3 | 88.4 | 89.2 | 90.3 | 91.4 |
| 92.1 | 93.1 | 94.2 | 95.2 | 96.3 |
| 97.1 | 98.2 | 99.1 | 100.2 | 101.1 |
| 102.2 | 103.4 | 104.1 | 105.2 | 106.2 |
| 107.3 | 108.4 | 109.3 | 110.4 | 111.4 |
| 112.1 | 113.1 | 114.1 | 115.1 | 116.1 |
| 117.4 | 118.3 | 119.4 | 120.1 | 121.1 |
| 122.4 | 123.3 | 124.4 | | |

ఆంజనేయులు,
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్